నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
20 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు
జిల్లా

## పుకార్లు.. షికార్లతో

# నేతల్లో అలజడి







**గ్రామ స్థాయి నుంచే 'టాకీ'బౌన్సర్లు**

- టిడిపి వ్యతిరేక ప్రచారంపై వైసిపి ధీటుగా కౌంటర్లు
- పార్టీలు మారుతున్నారంటూ సోషల్ మీడియాలో పోస్టులు
- ఎంపి కృష్ణదేవరాయలు పార్టీ మారనున్నాన్న ఫేక్ ప్రచారం
- ఎమ్మెల్సీ జంగాపై కొంతకాలంగా పుకార్లు..షికార్లు
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని పై కూడా అదే ఫేక్ పుకార్లు
- ఖండనలు ఇచ్చుకోలేక సతమతమవుతోన్న నేతలు
- ప్రతి గడప డేటాను సేకరిస్తున్న వాలంటీర్లు
- సచివాలయ పరిధిలో సైతం అన్నీ అంశాల కన్వీనర్లు
- ప్రభుత్వ పతకాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రణాళిక




నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,
పల్నాడు జిల్లా

ప్రత్యర్థులను బలహీన పరచాలంటే క్షేత్ర స్థాయి నుంచే బలంగా ఉండాలన్న లక్ష్యంతో ఒక వైపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మరో వైపు ప్రతిపక్ష నేత చంద్రబాబులు క్షేత్ర స్థాయిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఎన్నికలు దగ్గరపడుతోన్న కొలది రాజకీయంలో జరుగతుతోన్న పరిణామాలుపై ప్రత్యేక ప్రధాన పార్టీలు అధినేతలు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు జిల్లా కేంద్రాలలో పర్యటిస్తూ వైసిపి ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టేందుకు వైసిపి ప్రత్యేక కమిటీలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పార్టీలపై వస్తున్న విమర్శలు ఎలా ఉన్నా వ్యక్తిగతంగా నేతలను టార్గెట్ చేస్తూ వస్తోన్న పుకార్లు సోషల్ మీడియాలో షికార్లు చేస్తున్నాయి. రాజకీయ నేతలు వ్యక్తిగతంగా వివరణలు, ఖండనలు ఇచ్చుకోలేక సతమతమవుతున్నారు. ఎంపి కృష్ణదేవరాయలు, టిడిపి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు పార్టీ మారుతున్నారని సోషల్ మీడియాలో విసృతంగా ఫేక్ పోస్టులు పెడుతున్నారు. దీంతో వారు ఖండనలు, వివరణలు ఇచ్చుకోలేక సతమతమవుతున్నారు. ఇదిలావుండగా, గడపగడప కార్యక్రమాలతో పల్లె,పట్టణాల గడపను తొక్కుతున్న ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు జరుగుతున్న పరిణామాలపై వివరాలు సేకరించి ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఎదుర్కొవాలని ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. రానున్న 100 రోజులేకాకుండా, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఏదో ఒక కార్యక్రమంతో నిత్యం ప్రజల్లో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, గృహ సారధులతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 7లక్షల మంది సైన్యం ఇంటింటి వెళ్ళి సేకరించడంతో పాటుగా టిడిపి ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం అందుతోంది. ఇదిలావుండగా, వైసిపి చేపట్టిన అనేక కార్యక్రమాలు ప్రత్యర్థి పార్టీలు నిర్వహించక పోవడంతో వైసిపికి ప్రజల్లో మైలేజి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే టిక్కెట్ల కేటాయింపు ప్రక్రియలో భాగంగా నేతల్లో అసంతృప్తి రాగాల కారణంగా అధికార వైసిపి గ్రాఫ్ పడిపోతుందన్న భావన వైసిపి శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. దీంతో ప్రత్యర్ధి పార్టీలకు మైలేజి వస్తుందని తెలుసుకున్న వెంటనే ఆయా ప్రాంతాలలో వైసిపి ఆధ్యర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఆదేశాలు వచ్చినట్లు **మిగతా 3వ పేజీలో**




## విగ్రహాలు పెట్టి దళితుల్ని

# మభ్యపెట్టలేవు

- 6 వేలకు పైగా దళితులపై దాడులు
- దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేశావు
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

# పల్నాడు వైసీపీలో మార్పులేనట్లేనా..!



**ఎంపీ కృష్ణదేవరాయలుకు లైన్ క్లియరా..?**

- పల్నాడులో సామాజిక కూర్పు లేనట్లే
- ఇప్పటికే చిలకలూరిపేట చేంజ్
- నర్సరావుపేట, వినుకొండపై ఇప్పటికే స్పష్టత
- గురజాల, సత్తెనపల్లి, పెదకూరపాడు సీట్లు ప్రకటన పెండింగ్
- ఈనెల చివరి వారంలో పల్నాడు సీట్లు కొలిక్కి

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

వైసిపి అధినేత మఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యూహాత్మక నిర్ణయాలు స్వంత పార్టీ నేతలకే కాకుండా ప్రతిపక్ష టిడిపి నేతలకు సైతం అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.వై నాట్ 175 లక్ష్యంగా వ్యూహాత్మక అడుగులు వేస్తోన్న జగన్ ప్రతి నియోజకవర్గంను సొంతం చేసుకునే లక్ష్యంలో భాగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. నాలుగున్నర ఏళ్ళ పాలనలో ఎమ్మెల్యేలపై నియోజకవర్గాల వచ్చిన అసంతృప్తులను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను మార్పుకు శ్రీకారం చుట్టారు. జంబ్లింగ్ విధానంలో సిటింగ్ ఎమ్మెల్యేలను మరో నియోజక వర్గాని వెళ్ళే విధంగా స్థానచలనం చేయాలని నిర్ణయించారు. ఇప్పటకే 11 మందికి స్థాన చలనం చేశారు. అదే విధంగా మరి కొన్ని నియోజకవర్గాలలో స్థానచలనం చేయాలని నిర్ణయించినట్లుగా సమాచారం అందుతోంది. చిలకలూరిపేటకు కాపు వర్గానికి చెందన రాజేష్ నాయుడుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పిన నేపథ్యంలో అక్కడ సిటింగ్ ఎమ్మెల్యే, మంత్రి విడదల రజినిని గుంటూరు 2 కు పంపించిన విషయం విధితమే. ముఖ్యంగా ఉమ్మడి 13 జిల్లాలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉన్న గుంటూరు జిల్లాలో తొలి విడత మార్పునకు శ్రీకారం చుట్టిన చుట్టిన జగన్ అనేక వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపికి కంచుకోటగా ఉండేది.కమ్మ సామాజిక వర్గం చెప్పుచేతల్లో ఎక్కవగా ఉన్న గుంటూరును తమ వైపుకు తిప్పుకునే లక్ష్యంలో **మిగతా 3వ పేజీలో**

# కోడి కత్తి శీనుకి మద్దతుగా దళితులు నిరసన

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణంలోని తాలూక సెంటర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం వైకాపా ప్రభుత్వంలో దళితుల పై జరుగుతున్న దమనకాండ కు నిరసనగా, 5 ఏళ్ల నుండి జైల్లో మగ్గిపోతున్న కోడి కత్తి శీను కి మద్దతుగా నిరసన తెలిపి అంబెడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. టీడీపీ ఎస్సి విభాగం సత్తెనపల్లి నియోజకవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బలిజెపల్లి సురేష్ కుమార్ మాట్లాడుతూ... దళితులపై జరుగుతున్న దాడులను ఖండించారు. విజయవాడలో స్వరాజ్ మైదానంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వ్యతిరేకించారు. దళితులకు తీవ్ర అన్యాయం చేసిన జగన్మోహన్ రెడ్డి రానున్న రోజుల్లో ఎస్సీలకు క్షమాపణలు చెప్పి తీరాలని జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు గుంటూరు ఆశీర్వాదం డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీలకు రావాల్సినటువంటి అనేక రకమైన పథకాలను తీసివేసి దళితుల ఉసురుపోసుకు న్నాడని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితుల మీద దాడులు అత్యాచారాలు మరణ కాండలు ఎన్నో జరిగాయని ఇకనైనా మేల్కొని దళితులంతా ఏకమై జగన్మోహన్ రెడ్డిని ఓడించి ఇంటికి పంపి వేయాలని జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి బొజ్జ కాంతారావు పిలుపునిచ్చారు. రానున్న




రోజుల్లో సత్తెనపల్లి నియోజకవర్గ అసెంబ్లీలో కన్నా లక్ష్మీనారాయణని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన అనంత బాబు ని పక్కన పెట్టుకుని తిరుగుతూ... దళిత పథకాలను రద్దుచేసి దళితుల యొక్క ఆత్మగౌరవం మీద దెబ్బకొట్టారని నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు న్యాయవాది బొక్కా సంగీత రావు ఆరోపించారు. దళితులంతా ఏకమై దళిత కంఠముతో ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కోడి కత్తి శ్రీను గత ఐదేళ్లగా జైల్లోనే మగ్గుతున్న ఎటువంటి బెయిలు కూడా ఇవ్వకుండా పోలీస్ వ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకొని కేసులో ప్రధాన ఫిర్యాదిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కోర్టుకు వెళ్లి స్టేట్మెంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం జగన్మోహన్ రెడ్డికి మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఇకనైనా జగన్మోహన్ రెడ్డి కోడి కత్తి శ్రీను కేసులో కోర్టుకు వెళ్లి సాక్ష్యం ఇవ్వాలని అదేవిధంగా అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఈ యొక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీనియర్ నేత పల్లె మార్కు రాజు మాట్లాడుతూ... దళితులకు ఉన్న పథకాలు రద్దుచేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని రద్దుచేసి, జగన్మోహన్ రెడ్డి విదేశీ విద్యా పథకం గా పేరు మార్చి ఈరోజు అంబేద్కర్ విగ్రహం విజయవాడ పట్టణంలో ఏర్పాటు చేసి కపట ప్రేమ చూపుతున్నారన్నారు. సీనియర్ నేత శనగపుల నరసింహారావు, జంగాల శ్రీనివాసరావు, చిలక చంటి బాబు, కందుల జార్జి, చిలక గిప్సన్, బుల్లా నాగరాజు, బండారు ఏలీయా, చిలక శ్యామ్ గుజ్జర్లపూడి చంద్రకాంత్, వెలిశాల వెంకట్రావు , బోలమాల ప్రభుదాసు, నాని, రాజేష్, చింతపల్లి అజయ్ ఈ నిరసన లో పాల్గొన్నారు.

## విషం చిమ్మాలని చూస్తే ఈనాడు,ఆంధ్ర జ్యోతి మూల్యం చెల్లించక తప్పదు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ...కుల అహంకార ప్రాంతానికి నడిబొడ్డున జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయటాన్ని సహించలేని విషపత్రికలు ఈనాడు, ఆంధ్రజ్యోతి లు అసత్య ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఏఎంసి చైర్మన్ పెండెం బాబురావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్ లు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. శుక్రవారం పట్టణములో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పచ్చ పత్రికలు పిచ్చి ప్రేలాపనలు రాయటం పట్ల నిరసనగా ఆ రెండు పత్రికల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ఎస్సీలుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని" వాగిన చంద్రబాబు నాయుడు ఎక్కడ? నియామక పదవులను, చివరికి కాంట్రాక్టు పనుల్లోను ఎస్సీలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచిన మా దళిత పక్షపాతి జగన్మోహన్ ఎక్కడ అని వివరించారు. రామోజీరావు, ఏబీఎన్ రాధాకృష్ణ లు విష ప్రచారాలు మానుకోకపోతే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో డౌన్ డౌన్ ఈనాడు,ఆంధ్రజ్యోతి అంటూ జై జగన్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. నియోజవర్గ ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

## టిక్కెట్ కోసం ఇక్కట్లు పడుతున్న అంబటి

### - ఎద్దేవా చేసిన శ్రీనివాస రావు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



జగన్మోహనరెడ్డి సైన్యానికి "నేనే సర్వసైన్యాదక్షుడిని" అని పలుమార్లు తానే స్వయంగా ప్రకటించుకున్న రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యాలు అంబటి రాంబాబు, నేడు సత్తెనపల్లి టిక్కెట్ కోసం అనేక ఇక్కట్లు పడుతున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. ఈ సందర్బంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ... కొన్ని నెలల క్రితం అంబటి రాంబాబు సత్తెనపల్లి వై.సి.పి అభ్యర్థి గా నేనే "రాసి పెట్టుకోండి "అని, కొద్ది రోజుల క్రితం టిక్కెట్ విషయం "అధిష్టాన నిర్ణయమే తనకు శిరోధార్యం "అని అన్నారు. కొద్ది కాల వ్యవదిలోనే అంబటి రాంబాబు స్వరం మార్చారన్నారు. అంతేకాకుండా ఏ రాజ్యానికి అయిన అక్కడ సర్వ సైన్యాదక్షుడు ను ఆ రాజ్యం రాజు ప్రకటిస్తారు... కానీ ఇక్కడ అంబటి రాంబాబు మాత్రం నేనే జగన్ సైన్యానికి సర్వసైన్యాదక్షుడు ను అని ప్రకటించుకొన్నారు. అలాంటి ముఖ్య పదవిని తానే స్వయంగా ప్రకటించుకున్న అంబటి సైతం టిక్కెట్ కోసం పడని ఇక్కట్లు లేవన్నారు. తన వెటకారం మాటలతో చాలా మంది పార్టీ శ్రేణులను దూరం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.

## వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నసంతర్పణ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణం హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన అనిత లారెన్స్ రేగో జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలో ఉన్న సాధన అనాథ వృద్ధుల ఆశ్రమం లో వృద్ధులకు అన్నసంతర్పణ, రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిత లారెన్స్ రేగో మాట్లాడుతూ.. ఒక్కరై వస్తాము. ఒక్కరే వెళ్తాము. ఉన్నంతకాలం నలుగురికి సాయం చేస్తూ జీవిద్దాము. అలాగే బిడ్డలు ఉండి కూడా ఎంతోమంది అనాథ ఆశ్రమా లలో ఉంటున్నారని, అలాంటి వారికి సేవ చేసుకునే సహాయము చేసే అదృష్టం ఈ రూపంలో కలిగిందని చెప్పారు. అన్నదానంతో అనేక శాపాలు తొలుగుతాయని, అన్నదానం ఒక మహాదానమని, ధనం అందరికీ ఉంటుంది. మంచి గుణం కొందరికే ఉంటుంది. ఆ మంచి గుణాన్ని ప్రతి ఒక్కరు కలిగి ఉండి అనాథలకు, పేదలకు, వృద్ధులకు తమ వంతుగా సహా యము చేయాలన్నారు. ముందుగా వారి మధ్యలో బర్త్డే కేకు కట్ చేసి భోజనం వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, హృదయ రాజు, హెల్ప్ ఫౌం డేషన్ సభ్యులు సురేష్, సోమశేఖర్, వృద్ధాశ్రమం నిర్వాహకు సురేష్, పాల్గొన్నారు.

## ఘనంగా వేమన జయంతి వేడుకలు



యడ్లపాడు, మేజర్‌న్యూస్

మండలం లోని ప్రపంచ పర్యాటక ప్రదేశం కొండవీడు కోటలో ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి నేతృతంలో జరిగిన ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్ రామచంద్రారావు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ముందుగా వేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కార్యక్రమంలో రామచంద్ర రావు మాట్లాడుతూ ఆట వెలది పద్యాలకు ఆద్యుడు వేమన అని అన్నారు.వేమన జీవిత విశేషాలు స్మరించుకున్నారు కార్యక్రమంలో ఎంటిఎస్ ఉపాధ్యాయులు మోదుగుల రవికృష్ణ, సాహిత్య అభిలాషులు ఇందూరి వెంకటరెడ్డి, రేంజ్ అధికారి రమణమ్మ, కొండవీడు బీట్ ఆఫీసర్ పురుషోత్తమ రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## అర్ధరాత్రి ఆటోమొబైల్ షాపులో దొంగతనం చోరీకి పాల్పడ్డ గుర్తుతెలియని వ్యక్తులు

కారంపూడి, మేజర్‌న్యూస్



కారంపూడి పట్టణ శివారులోని వీర్ల దేవాలయం ఎదురు గల కాంప్లెక్స్ లో గల ఒక ఆటోమొబైల్ షాపులో గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి దొంగతనానికి పాల్పడ్డారు షాపులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో దుండగులు దొంగతనఉ చేసిన తీరని రికార్డ్ అయ్యాయి షాప్ యజమాని రోజు మాదిరిగానే పని ముగించుకుని ఇంటికి వెళ్ళిన తర్వాత అర్ధరాత్రి సమయంలో ఈ దొంగతనం జరిగినట్లుగా తెలుస్తోంది దొంగతనం ఏ మేరకు జరిగిందనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వాకర్స్ కు స్వచ్ఛమైన గాలి కరువాయే

పిడుగురాళ్ల,మేజర్‌న్యూస్



ఆహ్లాదకరమైన వాతావరణంలో స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటూ వాకింగ్ చేసే పాదచారులకు కూడా తప్పడం లేదు... నిత్యం వందల సంఖ్యలో చెరువు కట్ట చుట్టూ వాకింగ్ చేసే చిన్నారులు, యువకులు, మహిళలు, వృద్ధులు తదితర వాకర్షకు ద్విచక్ర వాహనదారుల నుంచి పొల్యూషన్ అనే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. ఉదయం సాయంత్రం వాకింగ్ చేసే సమయంలో ద్విచక్ర వాహనదారులు రంకెలు వేసుకుంటూ వాతావరణంలో పొల్యూషన్ సృష్టించి పాదచారులకు ఇబ్బందులు కలుగచేస్తున్నారు. సంబంధిత మున్సిపల్, శాఖ అధికారులు స్పందించి చెరువు కట్టమీద ద్విచక్ర వాహనదారులపై చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

## భూ హక్కుల చట్టం-2023 ను రద్దు చేయాలి: పలు సంఘాల నాయకులు డిమాండ్

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి సీపీఎం పార్టీ ఆఫీస్ నందు స్థానిక సీనియర్ డిఫెన్స్ న్యాయవాది బత్తిన శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో శుక్రవారం భూ హక్కుల చట్టం-2023 మీద సదస్సు జరిగింది . సదస్సుకు అధ్యక్షత వహించిన బత్తిన శ్రీనివాస బాబు మాట్లాడుతూ... ఈ భూ హక్కుల చట్టం రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తుందని, ప్రజాస్వామ్య హక్కులను భంగం కలిగిస్తుందన్నారు. ముఖ్య వక్త సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ ఈ చట్టం ప్రజల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు సులభ పద్ధ



తిలో అప్పచెప్పడానికి తీసుకు వచ్చారని, బిజెపి పార్టీ కి మన రాష్ట్ర ముఖ్యమంత్రి దాసోహం అన్నటు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ చట్టం పై కనీసం చర్చజరగకుండ మన రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకురావడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ అన్నారు. అదేవిధంగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయకుమార్ మాట్లాడుతూ... ఈ చట్టం వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కోసం విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మన పాలక వర్గాలు స్వతంత్ర ఆర్థిక విధ్గాలను విడనాడి బడా పెట్టుబడి దారీ వర్గాలకు ఉప యోగ పడే విధానాలు అమలు చేయ డం వల్లనే ఇటువంటి చట్టాలు వస్తు న్నాయని సిపిఎం ఎం ఎల్ పార్టీ నాయకులు పాటిబండ్ల కోటేశ్వర రావు తెలిపారు. సీపీఎం పార్టీ నాయకులు జి. విజయ కుమార్ ఈ చట్టం పట్ల ప్రజల అవగాహన కోసం త్వరలో భారీ సదస్సు నిర్వహిస్తామని, ఈ చట్టాన్ని వ్యతిరేకించాలని కోరా రు. ఈ సదస్సులో ఇంకా రాజు, జి. రాజు మాట్లాడారు. భవిష్యత్ లో ఒక కార్యాచరణ ద్వారా ప్రజలలోకి వెళ్లాలని వారు నిర్ణయించారు.

## పుకార్లు.. షికార్లతో.. నేతల్లో అలజడి..!!

(మొదటి పేజీ తరువాయి)




తెలుస్తోంది. అదే విధంగా సమస్య పరిష్కారం కోసం ఇటు ప్రభుత్వ యంత్రాంగాన్ని..అటు పార్టీ యంత్రాంగాన్ని ఒకే సారి కదిలించడంతో పార్టీ జనంలోకి చొచ్చుకుని వెళుతుందన్న భావనను కల్పిస్తున్నారు.కాగా పాలక పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి వెళుతున్న నేపధ్యంలో ప్రత్యర్థి పార్టీల కేడర్ కూడా యోచనలో పడు అవకాశం ఉంది. ముఖ్యంగా కుటుంబం పెద్దను పరిగణలోకి తీసుకున్న వైసిపి అందుకు అనుగుణంగా పార్టీకి మద్దతు తెలిపే విధంగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.

**ఇప్పటికే ప్రతి ఇంటి డేటాను సేకరించిన వాలంటీర్లు:**

పల్నాడు జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజవర్గాలలోని మండలాలు, గ్రామాలలోని ప్రతి ఇంటి డేటాను ఇప్పటికే వాలంటీర్లు సేకరించినట్లు సమాచారం. ఎవరికి ఏ పథకాలు అందుతున్నాయి. ఎవరికి అందకుండా పోయాయి. ఎందు ఆగాయి.. కారణాలు ఏమిటీ అనే అంశాలను సేకరించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలకు ధీటుగా కౌంటర్లు ఇస్తున్నారు. అదే విధంగా, వారు చేస్తున్న ప్రచారాలు అసత్యాలు అని నిరూపించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. నూతనంగా మంజూరు అయిన కొత్త ఫిన్షన్ల అందజేత వ్యవహారాన్ని అందరికి తెలిసేలా సోషల్ మీడియాను విరీతంగా వాడుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా,ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలలో అధికార యంత్రాంగం, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అందరు కలిసి ఇంటింటి నాయకులు తిరుగుతుం డటంతో వైసిపి ప్రభుత్వం పథకాల విషయంలో పగడ్బంది చర్యలు తీసుకుం టుందన్న భావన ప్రజల్లో కలుగుతుంది. రాష్ట్ర, జిల్లా, యంత్రాంగం, నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయి వరకు వెళ్లే విధంగా డిజైన్ చేసిన ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయి నుంచే గురి పెట్టినట్లుగా భావిస్తున్నారు.

**పిన్ టూ పిన్ సేకరణ :**

క్షేత్ర స్థాయిలో జరుగుతోన్న పరిణామాలను టిడిపి తన సొంత సర్వేలు, అధికార వైసిపి ఇంటిలిజెన్సుతో పాటు పార్టీ వర్గాల నుంచి సమాచారం సేకరిస్తున్న పార్టీలు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాయి. టిడిపి ఓటర్లు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉందన్న సమాచారాన్ని వైసిపి తీసుకుంటెంది. అదే ప్రక్రియను టిడిపి కూడా అనుసరిస్తోంది. ఇదిలావుండగా తటస్థులలో మదిలో ఏ పార్టీపై చర్చ జరుగుతుందో నన్న పరిణామాలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికలు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోన్న నేపధ్యంలో గెలుపు ఓటములను నిర్ణయించే చాయస్ తటస్థులకే ఉన్న క్రమంలో వారి నిర్ణయంను తెలుసుకునే పనిలో పార్టీల నేతలు ఉన్నారు.

## పల్నాడు వైసీపీలో మార్పులేనట్లేనా..!

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎవ్వరికి అంతు పట్టని విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.అదే విధంగా మంత్రి విడదల రజినిని కూడా చిలకలూరిపేట నుంచి తప్పించారంటే గెలుపే ప్రాతిపధికగా అధినేత నిర్ణయాలు తీసుకుంటున్నారన్న సంకేతాన్ని అందరికి ఇచ్చినట్లుగా భావిస్తున్నారు.

**పల్నాడు జిల్లాలో సామాజిక కోణం లేనట్లేనా..?**

రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సామాజిక కోణంలో అభ్యర్థులును మార్పుతున్నట్లు రాష్ట్ర వ్యాప్తంగా భావించినా పల్నాడు జిల్లాలో ఆ కోణం లేనట్లేనని తెలుస్తోంది. ఒక్క చిలకలూరిపేట నియోజకవర్గంను కాపులకు కేటాయించిన జిల్లా బిసీ లకు అవకాశం లేకుండా పోయింది. అయితే నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గాన్ని బిసీలకు కేటాయించాలని భావించినప్పటికీ ఇక్కడ కృష్ణదేవరాయలు మినహా మరో అభ్యర్థి అయితే గెలవరన్న భావన వ్యక్తమయింది. దీంతో ఆ ప్రయత్నాన్ని కూడా విరమించుకున్నట్లు సమాచారం అందులోంది. దీంతో పల్నాడు నియోజకవర్గాలలో ఎక్కడ కూడా మార్పులు లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే వినుకొండకు బ్రహ్మనా యుడును ఖరారు చేసిన నేపధ్యంలో నర్సరావుపేటకు కూడా గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి అధిష్టానం స్పష్టత నిచ్చారు. గురజాల, పెదకూపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాలను మాత్రమే అధిష్టానం స్పష్ట నివ్వాల్సి ఉంది. నెలాఖరులోగా పల్నాడు సీట్లపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# విగ్రహాలు పెట్టి దళితుల్ని మభ్యపెట్టలేవు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

విగ్రహం పెట్టినంత మాత్రాన దళితులను మభ్యపెట్టలేవని గురజాల మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి నేడు శంకుస్థాపన చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్లలో దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగాయన్నారు. 188 మంది దళితుల్ని హత్య చేశారన్నారు . దళిత దీనజనోద్ధారకుడిలా నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ ఊదరగొట్టే జగన్ రెడ్డి పాలనలో వారానికి 4 గురు దళితులు హత్యలకు, 6 గురు హత్యాయత్నాలకు, రోజుకు ఇద్దరు దళితులు దాడులకు, వారానికి ముగ్గురు దళిత మహిళలు అత్యాచారాలకు గురవుతున్నారన్నారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని విగ్రహ ఆవిష్కరణ చేస్తావని ప్రశ్నించారు. 4 లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశావన్నారు.దళిత బిడ్డలు విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని నాలుగేళ్ల పాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి.. జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్ ను అవమానపరిచా వన్నారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే, మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టావన్నారు . వ్యవసాయ భూమి ఉండటం భవిష్యత్తుకు ఒక భరోసా, సొంత భూమి ఆత్మగౌరవాన్ని పెంచుతుం దన్నారు. దళితులు ఆత్మగౌరవంతో సగర్వంగా బ్రతికేందుకు తెలుగుదేశం ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీము) తీసుకొస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చెయ్యలేదన్నారు. దళిత బిడ్డలు సైతం కార్పొరేట్ విద్య అభ్యసించేందుకు చంద్రబాబు నాయుడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసుకొస్తే, దాన్ని రద్దు చేశారన్నారు. 7748 మంది దళిత యువకులు ప్రయోజనం పొందిన ఇన్నోవాకార్ల పథకం రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీ చెల్లిమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ. లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. 15 దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చారన్నారు.కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాసును, ఆయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారన్నారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మృతుల్లో 12 మంది దళితులే. ప్రభుత్వ సలహాదారులు, రాజ్యసభ సభ్యుల నియామకంలో దళితులకు అన్యాయం చేశారన్నారు. సలహాదారులుగా దళితులకు తగిన అర్హతలు లేవంటూ అసెంబ్లీ సాక్షిగా అవమానించారు. వైసిపి పాలనలో దళితులపై దాడి జరగని రోజు లేదన్నారు. రాష్ట్రంలో దళితులపై రోజుకో దాడి నిత్యకృత్యమైందన్నారు.అసాంఘిక శక్తులు, అధికారపార్టీ రౌడీ మూకలు దళితులపై దమన కాండ సాగిస్తున్నా, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.2020 డిసెంబర్ లో సీఎం సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ అనే దళిత మహిళపై హత్యాచారం చేసి హత్య చేస్తే నిందుతులను నేటి వరకు అరెస్టు చెయ్యలేదన్నారు . దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో స్పష్టం చేసిందన్నారు. 2019-22 మధ్య కాలంలో ఎస్సీ, ఎస్టీ మహిళలపై 1294 నేరాలు జరగ్గా, అందులో 834 (65%) లైంగిక దాడులే. సీఎం సొంత నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం, అంకాలమ్మ గూడూరులో దళితుడైన జంజాల కృష్ణయ్యను ఉత్తమారెడ్డి అతి కిరాతకంగా హత్య చేశాడన్నారు . ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, రావివారిపాలెంలో దళిత స్త్రీ హనుమాయమ్మను వైసీపీ నాయకుడు ట్రాక్టర్ తో తొక్కించి చంపాడు. కడప పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డా. అచ్చెన్న కులం పేరుతో వేధించి హత మార్చారు. నెల్లూరు నారాయణపై దొంగతనం నిందవేసి స్టేషన్లో చిత్రహింసలకు గురిచేసి హత్మహత్య చేసుకునేలా చేశారన్నారు . కావలి కరుణాకర్ అనే దళిత యువకుడిని వైసీపీ నేతలు కేతిరెడ్డి జగదీష్ రెడ్డి, సురేశ్ రెడ్డి ల వేధింపులతో ఆత్మహత్య పాల్పడేలా చేశారన్నారు . వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రమణ్యంను అతి దారుణంగా హతమార్చారన్నారు . కరోనా కిట్లు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ రెక్కలు విరిచి నడిరోడ్డుపై అవమానించారన్నారు.మానసికంగా వేధించి చంపారన్నారు . లిక్కర్ రేట్లు ప్రశ్నించిన చిత్తూరు జిల్లా దళిత యువకుడు ఓం ప్రతాప్ అనుమానస్పదం మృతి చెందాడన్నారు. అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించినందుకు వర ప్రసాద్ కు గుండు గీయించారన్నారు.మాస్కు పెట్టుకోలేదని చీరాల థామస్ పేటకు చెందిన దళిత యువకుడు కిరణ్ ను పోలీసులు కొట్టి చంపారన్నారు.మెజిస్ట్రేట్ రామకృష్ణ పై దాడి చేశారన్నారు. మెజిస్ట్రేట్ రామకృష్ణ సోదరుడు రామచంద్ర పై దాడి చేసారన్నారు. పులివెందులలో దళిత మహిళ నాగమ్మపై అత్యాచారం చేసి, హత్య చేశారన్నారు. అమరావతిలో దళిత రైతులపైన అట్రాసిటీ కేసులు పెట్టి 18 రోజులు జైలు పాలు చేశారన్నారు. దళిత మహిళా డాక్టర్ అనితా రాణి వీడియోలు తీసి బెదిరించారన్నారు. పులివెందుల నాగమ్మకు న్యాయం చేయాలని పోరాడిన ఎం.ఎస్ రాజు, తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత గార్లపై అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారన్నారు. కచ్చులూరు బోటు ప్రమాదంపై ప్రశ్నించిన మాజీ ఎంపీ హర్ష కుమార్తె పై అక్రమకేసులు బనాయించారన్నారు. విశాఖ జిల్లా పెందుర్తి మండలంలో వైకాపాకు చెందిన నూతన్ నాయుడు, అతని భార్య కలిసి దళిత యువకుడు పర్రి శ్రీకాంతన్ను ఇనుప కడ్డీలతో కొట్టి శిరోముండనం చేశారన్నారు. వ్యక్తులపై, వ్యవస్థలపై దాడి చేయడమే వైసీపీ ప్రభుత్వ విధానమన్నారు. ఆకు రౌడీల నుంచి ఆర్థిక నేరగాళ్ల వరకు అంతా వైసీపీలోనే ఉన్నారన్నారు. తమ అక్రమాలు, అరాచకాలకు సహకరించని వారిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు.

## విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని 75 తాళ్లూరు గ్రామంలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న లక్ష్మీ తిరుపతమ్మ అనే విద్యార్థినికి విద్యా అవసరాల నిమిత్తం లాప్టాప్ ను మాగులూరి ఫౌండేషన్ అధినేత ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ అందించారు.. ఈ సందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు స్కాలర్షిప్‌లు ఉన్నత విద్య అభ్యసించే పేద విద్యార్థులకు లాప్టాప్‌లు ఎన్నో సేవా కార్యక్రమాలు మాగులూరి ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాగులూరి భాను ప్రకాష్, కుంచనపల్లి కిరణ్, కొండవీటి ప్రసాద్, ఏటుకూరు సురేష్, తాళ్లూరి రమేష్, శివాజీ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ప్రారంభం

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ వేమవరపు నాగేశ్వరరావు ప్రారంభించారు. సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు వైద్యానికి ఎంతో ఖర్చు చేస్తుందని ఆయన అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత గ్రామాల్లో ప్రారంభించి అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందిస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# యువ నేతకు గజమాలతో ఘన సత్కారం

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాంను గజమాలతో అభిమానులు ఘనంగా సత్కరించుకున్నారు. అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముప్పాళ్ళ మండలం కుందురు వారి పాలెం గ్రామానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యువ నేత డాక్టర్ కోడెల శివరామను పార్టీ కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు సాదర స్వాగతం పలుకుతూ భారీ గజమాలతో ఘనంగా సత్కరించుకొని బ్రహ్మరథం పట్టారు. మీ వెంటే మేముంటాం శివరామన్న అంటూ జై.. జై లు పలికారు.



## వేప చెట్టుకు కారుతున్న పాలు



కారంపూడి, మేజర్‌న్యూస్
వేప చెట్టుకు పాలు కారుతున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కారంపూడి మం డలంలో ఒప్పిచేర్ల గ్రామంలోని పొట్టి శ్రీరాములు కాలనీలోని బాల ఉగ్ర నరసి ంహ స్వామి దేవస్థానం వద్ద వేప చెట్టుకు పాలు కారుతున్న దృశ్యం చోటు చేసుకుంది. ఈ సంఘటన చూసేందుకు గ్రామంలోని ప్రజలు తరలివస్తున్నారు.

## మర్యాదపూర్వకంగా రాజేష్ నాయుడుని కలిసిన 7వవార్డు వైఎస్ఆర్సిపి నాయకులు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
పట్టణంలోని 7వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు ఈమని నాగజ్యోతి, నిడమానూరు శరత్, నిడమానూరు వెంకట్ లు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల దండలతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ బీసీసెల్ అధ్యక్షులు గుంజి వీరాంజనేయులు, జాతీయ బీసీ సంక్షేమసంఘం పట్టణ అధ్యక్షులు గుంజి బాజి తదితరులు పాల్గొన్నారు.

## వీరమ్మ మృతికి మర్రి సంతాపం



నాదెండ్ల, మేజర్ న్యూస్
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరివి రాంబాబు తల్లి వీరమ్మ శుక్రవారం మధ్యాహ్నం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకొన్న శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నాదెండ్ల లోని వారి ఇంటి వద్ద ఉన్న పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట సాతులూరి కోటి ,అన్నలదాసు శ్యామ్ పాల్ , బివి రెడ్డి ,కొప్పుల జ్యోతిరత్నబాబు, యేసురత్నం , వందనం తదితరులున్నారు.

# ఘనంగా శ్రీ యోగి వేమన జయంతి వేడుకలు



వినుకొండ, మేజర్‌న్యూస్
నియోజకవర్గ శ్రీ యోగి వేమా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అల్పాహారంపులిహోర పంపిణీ చేశారు.శ్రీ యోగి వేమన జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం హర్షణీయం అని,విశ్వ కవి శ్రీ యోగి వేమన పేరు ను ఏదో ఒక జిల్లాకు పెట్టాలి అని, వినుకొండ నియోజకవర్గ శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి అధ్యక్షులు ఆరె శివారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని పల్నాడు రోడ్ లో వినుకొండ నియోజకవర్గ శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి కార్యాలయం దగ్గర యోగి వేమన జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యోగి వేమన, వై.యస్. ఆర్ చిత్రపటాలకు సేవా సమితి నాయకులు పుల మాలలతో నివాళులర్పించారు. సేవా సమితి అధ్యక్షులు ఆరె శివా రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశ్వకవి యోగి వేమన జయంతి ని ప్రతి సంవత్సరం జనవరి 19 న అది, కారికంగా నిర్వహించటం హర్షణీయం అని.. అలాగే రాష్ట్రం లో ఏదో ఒక జిల్లాకు యోగి వేమన పేరు పెట్టాలని వినుకొండ నియోజకవర్గ శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి తరుపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.వినుకొండ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, మాజీ ఎంపీపీ ములకా రామతులసి రెడ్డి లు మాట్లాడుతూ సామాన్య ప్రజానీకం యోగి వేమన పద్యాలు ధ్వారా జ్ఞానాన్ని పొందటం జరిగింది అని, ఆయన చూపిన మార్గం లో అందరూ పయనిం చాలని చూసిం చారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ఉపాధ్యక్షులు కొణతం ఎరుకల రెడ్డి, లేళ్ల అంజిరెడ్డి,వజ్రాల కృష్ణా రెడ్డి, తుమ్మా రామకృష్ణా రెడ్డి లు, కోశాధికారి యారం రామిరెడ్డి, ఎడ్యకే షనల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు మాల పాటి బాస్కర్ రెడ్డి,ట్రస్ట్ ట్రెజరర్ బిక్కం వెంకట నారా యణ రెడ్డి,సేవా సమితి మాజీ అధ్యక్షులు మూలె వెంకటేశ్వర రెడ్డి,గౌరనింగ్ బాడీ సభ్యులు కేసరి ప్రకాష్ రెడ్డి,చల్లా రవీంద్రనాథ్ రెడ్డి, సోము వెంక టేశ్వర రెడ్డి, గుమ్మా శ్రీకాంత్ రెడ్డి,మూలె బాల చెన్నారెడ్డి,ఇసిరెడ్డి రామిరెడ్డి లు,మాజీ సర్పంచ్ లు కొత్త కృష్ణారెడ్డి,నక్కా బ్రహ్మా రెడ్డి లు,న్యాయవాది కొత్త సుందర్ రెడ్డి,వినుకొండ పిఏసిఎస్ సీఈఓ కర్ణాటి చెన్నకేశవ రెడ్డి,సేవా సమితి నాయకులు ములకా పెద్ద యలమందారెడ్డి,భవనం సంజీ వరెడ్డి,యేరువ పాతిమా రెడ్డి, ములకా చిన్న యల మందా రెడ్డి,తుమ్మా వెంకట రెడ్డి (బొట్టు),యజ్ఞం రామిరెడ్డి,రాష్ట్ర వికలాంగుల సంస్థ మాజీ డైరక్టర్ పునుగోటి సుబ్బారెడ్డి,రొడ్డా శ్రీనివాసరెడ్డి,భవన కట్టుబడి మేస్త్రి కోటిరెడ్డి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులుగా ఎన్నికైన.కె.నవీన్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
పట్టణం లోని 37 వ వార్డు నందు కౌన్సిలర్ పాములపాటి శివకుమరి నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అందరూ ఏకగ్రీవంగా వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా కాళహస్తి నవీన్ ,ఉపాధ్యక్షులు గా తోండపి శ్రీకాంత్ నీ ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు వారికి అభినందనలు తెలియజేశారు, వారికి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని సూచించారు.

## సోనుకుమార్ నాయక్ అకాలమరణం

**-సంతాపం తెలిపిన మల్లెల రాజేష్ నాయుడు**



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
పట్టణంలోని 34 వార్డు సుగాలి కాలనీకి చెందిన వడితే చిన్నాబాయి కుమారుడు సోనుకుమార్ నాయక్ గురువారం అకాల మరణం చెందాడు. సమాచారం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు సోనుకుమార్ నాయక్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే అతని అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు. మట్టి ఖర్చులకు రూ.10,000ల ఆర్థికసాయం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల కోటేశ్వరరావు, 34వ వార్డు కౌన్సిలర్, 15వ ఆర్థిక సంఘ సభ్యులు వాడితే కోటా నాయక్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిబాబు, 34వ వార్డు వైస్ ప్రెసిడెంట్ కవల దినేష్, క్రాంతి, సచివాలయం, బూత్ కన్వీనర్ నరసింహ నాయక్, డీలర్ మీసాల రవి, విష్ణు నాయక్, రెడ్డి నాయక్, సైకిల్ షాప్ శ్రీను నాయక్, బొంతా రమణయ్య , చంటి, గుంజి బాజి, పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు సోనుకుమార్ నాయక్ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

# విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు మార్చిన దళిత ద్రోహి జగన్

- 6 వేల మంది దళితులపై దాడులు చేసిన వైసిపి
- 180 మంది దళితులను హతమార్చిన జగన్
- కోడి కత్తి దళిత శ్రీను ఐదేళ్లగా జైల్లో మగ్గబెడుతున్న జగన్: జివీ



వినుకొండ, మేజర్‌న్యూస్
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యకు పథకానికి అంబేద్కర్ పేరు మార్చి దళితులను అగౌరవపరిచిన సీఎం జగన్ మోహన్ రెడ్డి అని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులను జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 125 వేల అడుగులకు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెడితే దళితులు మీరు చేసిన పాపాలను చెప్పాలని అన్నారు చంద్రబాబు నాయుడు దళితులను గౌరవిస్తూ విదేశీ రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టి పది నుండి 15 లక్షలు విదేశీ విద్యకు విధులు కేటాయించి పేద విదేశీ విద్య అందించడం జరిగిందని అటువంటి పథకానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మార్చి జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టుకోవడం దళితులను అగౌరవ అన్నారు. నాలుగేళ్ల వైసిపి పనుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులను జగన్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు విదేశాలకు పంపలేదు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. టిడిపి పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అనేకమందికి రుణాలు అందించి ఆదుకుంటే వైసిపి పాలనలో జగన్ రెడ్డి కార్పొరేషన్ నిధులు కేటాయించకుండా దగా చేశాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6 వేలమంది దళితులపై వైసిపి దాడికి పాల్పడిందని 180 మంది దళితులను హతమార్చారని ఇది జగన్ రెడ్డి దళిత ద్రోహం కాదా అని ప్రశ్నించారు. 50 వేల బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీగా ఉంటే దళితులపై ప్రేమ ఉన్న జగన్ రెడ్డి ఐదేళ్లలో ఎందుకు భర్తీ చేయలేదు అని ప్రశ్నించారు. దళిత వాడలకు 200 యూనిట్లు లోపు కరెంటు ఉచితంగా చంద్రబాబు నాయుడు నాడు అందిస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం ఉచిత కరెంటు ఎత్తివేసి అధిక బిల్లులతో దళితులను దోపిడీ చేశారని అన్నారు. దళితులు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో రాజధాని ఏర్పాటుకు శ్రీకారం చుడితే దళిత యువతకు ఉద్యోగాలు రాకూడదని దురుద్దేశంతో రాజధానిని అడ్డుకున్నారని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 4 లక్షల మందికి దళితులకు నాడు టిడిపి ప్రభుత్వం లబ్ధి చేకూరిస్తే జగన్ రెడ్డి కార్పొరేషన్ లను నిర్వీర్యం చేసి దగా చేశాడని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అందుబాటులోకి తెస్తే ఆ స్కూల్స్ ను ఏర్పాటు చేయకుండా అడ్డుకోవటమే కాక హైకోర్టుకు వెళ్లి తల్లిదండ్రులు సాధించుకోస్తే జగన్ రెడ్డి సుప్రీంకోర్టులో కేసు వేసి అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. కోడి కత్తి కేసులో దళితుడు శ్రీనుకు ఐదేళ్లగా బెయిల్ రాకుండా సీఎం జగన్ రెడ్డి అడ్డుకుంటూ జైల్లోనే మగ్గబెడుతున్నాడని, కోడి కత్తి శ్రీను బయటికి వస్తే అసలు సీను బయటపడుతుందని భయంతో జైల్లో ఉంచారని అన్నారు. కోడి కత్తి కేసులో దళిత శ్రీనును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలా దళితుల అభ్యున్నతిని అడుగడుగునా అడ్డుకుంటూ దగా చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి పాపాలను రాష్ట్రంలోని దళితులు 125 అడుగులు అంబేద్కర్ విగ్రహం పెట్టినంతమాత్రాన మర్చిపోరని, అంబేద్కర్ రాజ్యాంగాని కి వ్యతిరేక పాలన సాగిస్తున్న జగన్ రెడ్డికి అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించే నైతిక హక్కు లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రాజకీయ స్వార్థం కోసం ప్రశాంతంగా ఉన్న పచ్చని పల్లెల్లో గొడవలు పెట్టి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాడని విమర్శించారు. వారి అవినీతిని ప్రశ్నించిన వారిపై దాడులు హత్యాయత్నాలు దుర్మార్గాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని తగిన విధంగా బ్రహ్మనాయుడు కి బుద్ధి చెప్పాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బెదిరించి ఎలక్షన్ చేయాలనుకోవడం నీ అవివేకత్వానికి నిదర్శనం అన్నారు. రానున్న ఎన్నికల్లో బ్రహ్మనాయుడు అహంకారానికి, అవినీతి అక్రమాలకు ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. సమావేశంలో. ఐఏఎస్ అకాడమీ చైర్మన్ పారా లక్ష్మయ్య గారు, డి.యల్.డి.ఏ చైర్మన్ లగడపాటి వెంకటరావు,నియోజక వర్గం టీడీపీ పరిశీలకులు మానుకోండి శివ ప్రసాద్,పల్లమీసాల దాసయ్యా, బుచ్చు అంజి రెడ్డీ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి ఆకాశమంత బులుగుమయం

**వైయస్ఆర్సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్తమల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో కదంతొక్కిన వైయస్సార్సీపి శ్రేణులు**

**విజయవాడలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సామాజిక సమతా సంకల్ప సభకు వేలాదిగా తరలిన నాయకులు, కార్యకర్తలు**





చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

నియోజకవర్గం బులుగుమయమైంది. జై భీమ్ జై జగన్ జై జై మల్లెల నినాదాలతో నియోజకవర్గంలోని పల్లెలు, పట్టణం మారు మ్రోగింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో శుక్రవారం సాయంత్రం జరగనున్న ప్రపంచంలోనే ఎత్తైన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 206అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ, సామాజిక సమతా సంకల్ప సభకు చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా బస్సులు, కార్లలో ర్యాలీగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్లారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలతోపాటు కుల, మతాలకు అతీతంగా జరిగిన ఈర్యాలీ చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మేమంతా మీ వెంటే మా జెండా వైఎస్ఆర్సిపి, మా నమ్మకం జగన్ మా అండ దండ మల్లెల రాజేష్ అంటూ చిలకలూరిపేట ప్రజానీకం నినదించింది. యడ్లపాడు మండలం బోయపాలెం పరిధిలోని పార్వతీదేవి అమ్మవారి దేవాలయం వద్ద ర్యాలీని మల్లెల రాజేష్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో జై భీమ్ నినాదాలు చేస్తూ విగ్రహావిష్కరణ సభకు తరలివెళ్ళారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు బస్సులో కార్లలో జాతీయ రహదారిపై నిర్వహించిన ర్యాలీ అంబేద్కర్ స్ఫూర్తిని చాటింది.

ఈ సందర్భంగా మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడుతూ భావితరాలకు స్ఫూర్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతి వనం అని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ సామాజిక న్యాయ మహాయజ్ఞాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజంలో అసమానతలు తొలగించేందుకు సీఎం వైఎస్ జగన్ చేస్తున్న కృషి శ్లాఘనీయమని అన్నారు. అంబేద్కర్ 206 అడుగుల విగ్రహాన్ని ఆకాశాన్ని ముద్దాడేంత ఎత్తునకు నిర్మించడం గర్వించదగిన పరిణామమని ప్రపంచంలోనే భారీ కాంస్య విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో వివిధ హెూదాలలో ఉన్న నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్: పిఆర్కె



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్

సామాజిక న్యాయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనమని, ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణం నుంచి విజయవాడకు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వెళ్తున్న బస్సులను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ సమన్యాయం ఉండేలా భారత రాజ్యాంగాన్ని సృష్టించిన మహనీ యుదని ఆ మహనీయుడికి గుర్తుగా విజయవాడలో 206 అడుగుల కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించడం సంతోష కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బోయ రఘురామిరెడ్డి, జడ్పిటిసి మల్లుస్వామి, బూడిద శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా కందులు కొనుగోలు

**మండల ప్రత్యేకాధికారి బోయపాటి రవిబాబు**



నూజెండ్ల మేజర్‌న్యూస్:

రైతు భరోసా కేంద్రాలు ద్వారా ఈ-క్రాప్ నమోదు,ఈ-కేవైసి పూర్తి అయిన రైతుల నుండి మద్దతు ధరకు కందులు కొనుగోలు చేయునట్లు మండల ప్రత్యేకాధికారి బి.రవిబాబు అన్నారు. మండలంలోని రవ్వారం గ్రామంలో గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా కులాల సర్వ్, పారిశుద్ధ్య పనులు, స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, విలేజ్ క్లినిక్, జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణం,సైడ్ కాలువలు నిర్మాణాలును,ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీలను శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రామ సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ పరిధిలోని పోలింగ్ బూతులుకు వెళ్లలేని వాళ్ళను గుర్తించి, ఓటర్ లిస్ట్ లో నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. గ్రామంలో రక్తంలో హీమోగ్లోబిన్ శాతం 12 గ్రా/డియల్ కన్నా తక్కువగా ఉన్న బాలికల గృహాలను సందర్శించి, ఆయా బాలికలకు మరియు తల్లిదండ్రులుకు ఐరన్ ఎక్కువగా లభించే ఆహార పదార్థాలు గురించి అవగాహన కల్పించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను తనిఖీ చేసి, సిబ్బందికి తగు సూచనలు జారీచేసి, ఆయుష్మాన్ భారత్ పీఎమ్ జన్ ఆరోగ్య యోజన కార్డ్స్ పంపిణీ చేశారు. అనంతరం రవ్వారం గ్రామంలో కంది పంటను పరిశీలించి, రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్బీకేల ద్వారా కందులు క్వింటా రూ.9307 చెల్లించి కొనడం జరుగుతుందన్నారు. కందులు విక్రయించిన రైతులకు వారంలోపు వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం, ఏఈవో ఎలీషా, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్ల పాల్గొన్నారు.

## పార్టీ నాయకునికి యువనేత డాక్టర్ కోడెల శివరాం పరామర్శ

సత్తెనపల్లి మేజర్‌న్యూస్:

తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, కోడెల కుటుంబానికి అత్యంత ఆప్తులు శ్రీనివాసరావును సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నాయకులు, యువ నేత డాక్టర్ కోడెల శివరాం పరామర్శించారు. భీమవరం గ్రామానికి చెందిన పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మోడీ శ్రీనివాసరావు ఇటీవల గుంటూరులోనీ ఓ ప్రైవేట్ హాస్పిటల్లో వెన్నెముక ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్నారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ పార్టీ నాయకుడిని పరామర్శించి అతనికి సంబంధించిన వైద్య రిపోర్టులను పరిశీలించి పలు సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుడివాడ చిన్న గురునాధంకు ఘన సన్మానం



వినుకొండ మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుడివాడ చిన్న గురునాధం ను వినుకొండ ఆర్యవైశ్యలు ఘనంగా సత్కరించారు. ఇటీవలే ఆర్యవైశ్య రాష్ట్ర సమావేశంలో వినుకొండ పట్టణానికి చెందిన గుడివాడ చిన్న గురునాధం కు పల్నాడు జిల్లా అధ్యక్షుడు గా నియమిచ్చారు.తొలిసారిగా వినుకొండ వాసికి జిల్లా అధ్యక్ష పదవి వరించడం వినుకొండ పట్టణ ఆర్యవైశ్యలు గురునాధం నివాసానికి చేరుకొని ఆయన్ను దుశ్శాలవ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రానున్న రోజులలో మరిన్ని పదవులు అలకరించాలని పలువురు ఆకాక్షించగా సంఘం తరుపున గురునాధం మాట్లాడుతూ అందర్నీ కలుపుకొని ఆర్యవైశ్య బలోపేతానికి,ఆర్యవైశ్య పేదలకు అండగా ఉంటామని గురునాధం భరోసా ఇచ్చారు. వినుకొండ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేష్ ఖన్నా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పులిపాటి రామారావు శ్రీ గుంటి ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ చుండూరు శ్రీమన్నారాయణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రెడ్డి బంగారయ్య ప్రసన్న రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొల్లిపర బాలసుబ్రమణ్యం వినుకొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గ్రంధి శీల హనుమంతరావు వినుకొండ మున్సిపల్ కౌన్సిలర్ గర్రె శ్రీనివాసరావు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్తమాసు శివమార్కెట్‌యార్డ్ మాజీడైరెక్టర్ అన్న సుబ్బారావు వినుకొండ మున్సిపల్ కౌన్సిలర్ రెడ్డినాగపద్మనగేష్. రెడ్డి వెంకటరత్నం.గ్రంధి శీలాశివ, మల్లికార్జున గూండా సురేష్‌బాబు, పెండ్యాల క్రాంతితో పాటు పలువురు ఆర్యవైశ్యప్రముఖులు పాల్గొన్నారు.

## తేరాలలో కులగణన సర్వేకు సహకరించని సర్వర్

దుర్గి, మేజర్‌న్యూస్:



దుర్గి మండలంలోని పోలేపల్లి సచివాలయం పరిధిలో ఉన్న తేరాల గ్రామంలో ప్రభుత్వం నిర్వహించే కుల గణన సర్వేను శుక్రవారం సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ పాదం విజయకుమార్, డిజిటల్ అసిస్టెంట్ వి.నాగరాజు ప్రారంభించారు. గ్రామాలలో పొలం పను లు ముమ్మరంగా ఉండడంతో ప్రజలు అందుబాటులో ఉండడం లేదు. కొందరికి వేలిముద్రలు సక్రమంగా పడకపోవడం, గ్రామా లలో సర్వర్ సరిగా పని చేయకపోవడంతో సర్వే నత్తనడక నడుస్తుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలని వెల్ఫేర్ సెక్రెటరీ పాదం విజయకుమార్ కోరారు. ఈ సర్వేలో వాలంటీర్లు జి.ప్రతిమ, విజయశ్రీ,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత మహా కవి వేమనను ఆదర్శంగా తీసుకోవాలి

నరసరావుపేట మేజర్‌న్యూస్

వ్యక్తిత్వ వికాసానికి, సమాజం పట్ల అవగాహనకు యోగి వేమన రచనలు ఎంతో ఉపయోగపడతాయని, జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. శిక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకవి వేమన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండ వీటి రెడ్డి రాజుల కాలంలో వేమారెడ్డి గా ఉన్నా వేమన స్వీయ అనుభవం తదుపరి తాను పొందిన్ అనుభవాలను పద్య రూపములో మలచి సమాజ చైతన్యనానికి కృషి చేశారన్నారు. శ్రీ రంగం శ్రీనువాసరావు (శ్రీ.శ్రీ) సైతం పలు సందర్భాలలో తన కున్న ముగ్గురు గురువులలో వేమన ఒకరని తెలిపేవారన్నారు. వారి రచనలు అందరికి అర్థం అయ్యేల్లా ఉండేవారన్నారు. ఈ సందర్భంగా పలువురి సిబ్బంది చేత వేమన పద్యాలను పలుకరించి వాటి అర్థాలను వివరించారు. ఈ కార్యక్రమములో జిల్లా రేవిన్యూ అధికారి వినాయకం, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొనారు.

## ఘనంగా యోగి వేమన జయంతి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో యోగి వేమన జయంతి ఘనంగా జరిగింది. తొలుత వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కన్వీనర్ తాటి పర్తి జయరామి రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తెలిసిన ప్రజా కవి వేమన అన్నారు. వేమన పద్యాలు తెలియని తెలుగువారు వుండరు అన్నారు.పాఠశాల విద్యా స్థాయిలోనే వేమన పద్యాలను తప్పనిసరిగా అధ్యయనం చేయాలని వారు చూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం , జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు , స్టేట్ కౌన్సిల్ మెంబర్ అన్నప రెడ్డి లక్ష్మణ్ , మండల ప్రధాన కార్యదర్శి బండారు నాగరాజు , మండల ఉపాధ్యక్షులు గోపిదేసి అశోక్ , అన్నప రెడ్డి వీరేంద్ర బాబు , ముద్ద పాటి సుబ్బారావు ,గౌస్, జిల్లాయువ నాయకులు పులు గుజ్జు మహేష్ తదితరులున్నారు.

## దళిత ద్రోహి అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించటం సిగ్గుచేటు -తేదేపా, జనసేన నాయకులు



గురజాల, మేజర్‌న్యూస్

దళిత ద్రోహి అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించటం సిగ్గుచేటనీ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు అన్నారు. అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నిరసన జగన్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు నిరసనగా శుక్రవారం సాయంత్రం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు మాట్లాడుతూ ఒక దళిత ద్రోహి, దళితులకు విదేశీ విద్య రద్దు చేసిన సీఎం, ఒక దళితుడు శ్రీనుని కోడి కత్తి కేసులో 5 సంవత్సరాలు గా బెయిల్ రాకుండా చేసిన ఒక దళిత ద్రోహి సీఎం ఆ విగ్రహాన్ని ఆవిష్కరించే హక్కు జగన్ కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసుపోగు రాంబాబు, కత్తి ప్రసంగి, జనగా దావీదు, చింతకాయల దానయ్య, మాలపాటి శ్యాంబాబు, కుక్కమూడి కళ్యాణ్ అలాగే పట్టణ అధ్యక్షులు అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు నేలవల్లి బొల్లయ్య, చాగంటి శ్రీను, కొట్టే శ్రీను, శరమళ్ళ హనుమంతురావు,జనసేన నాయకులు ఉప్పుడి నరసింహారావు, చింతకాయల కళ్యాణ్ పాల్గొనడం జరిగింది పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన పెద్దకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని శుక్రవారం మర్యాదపూర్వకగా కలిసిన పెదకూరపాడు నియోజ కవ ర్గం మాజీ శాసనసభ్యుల ఇంచార్జి డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆయన తన యుడు పెదకూరపాడు నియోజకవర్గం యువ నాయకులు కొమ్మాలపాటి సా యి సుధాకర్ . నియోజకవర్గం లోని పలు అంశాలపై చర్చించడం జరిగిం ది. నియోజకవర్గంలోని స్థానిక నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసు కుంటూ నియోజకవర్గంలో తెదేపాను బలోపేతం చేయాలని లోకేష్ సూచించారు.

# నరసరావుపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా చిన్ని



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణానికి పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘ పెద్దలచే పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులచే మరియు పట్టణ ఆర్యవైశ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నియమించబడిన చిన్ని వెంకట శ్రీనివాసరావు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ని మర్యాదపూర్వకంగా పెద్దలు అందరితో కలిసి విషయం తెలియపరచడమైనది. సందర్భంగా శాసనసభ్యులు వెంకట శ్రీనివాసరావు గత పది సంవత్సరములుగా అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నేడు పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పట్టణంలో మీ సేవలు విస్తృతం కావాలని,ఆర్యవైశ్య సమస్యలు ఉన్నచో పెద్దలతో కలిసి పరిష్కరించాలని తెలియజేసినారు. సంఘ అభివృద్ధికి మిగతా కమిటీని కూడా ఏర్పాటు చేసుకొని చక్కగా సమాజ సేవలో పాల్గొనవలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రమేష్ ,నిడమానూరి సురేంద్ర , మాజేటి సాంబశివరావు ,కొత్తూరి కిషోర్ ,ప్రవళిక సత్యం ,కొత్తూరి గోపి ,బాబి డిటిఎస్,రెడ్డి మురళీకృష్ణ, మద్ది రామ బ్రహ్మానందరావు,చేగు వెంకటేశ్వరరావు,కొత్త సాంబశివరావు వి ఎస్ పి,బత్తుల విష్ణువర్ధన్ రావు, అత్తులూరి శ్రీకృష్ణ, భవిరిశెట్టి నాగేశ్వరరావు, చిలకల రామకృష్ణ, గాదం శెట్టి రామకృష్ణ, అన్న చంద్రమోహన్,దారా వీర బ్రహ్మం ,తాడువాయి శ్రీనివాసరావు, మిట్టపల్లి చంద్రశేఖర్,పచ్చిపులుసు జగన్నాథం,రావి క్రింది వెంకట సుబ్బారావు,గుండా కృష్ణ తదితరులు పాల్గొని చిన్ని వెంకట శ్రీనివాసరావును అభినందించినారు.

## పగడ్బందీగా కులగణన
## సర్వే జాయింట్ కలెక్టర్



నరసరావుపేట, మేజర్‌న్యూస్

పగడ్బందీగా పల్నాడు జిల్లాలో కులగణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సూచించారు.పల్నాడు జిల్లా 21 వార్డు పిడుగురాళ్ల, 9 దాచేపల్లి వార్డుల్లో జరుగుతున్న కులగనన లపై సంబంధిత జిల్లా ఆఫీసర్లతో, సచివాలయ సిబ్బందితో మాట్లాడారు.కులగరణ సర్వే అనేది సున్నితమైన అంశమని అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకొని పారదర్శకంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు.సర్వే ద్వారా కులాల వివరాలు, నివాసంలో ఎంతమంది ఉంటున్నారు అనేది సచివాలయ సిబ్బంది రూట్ మ్యాప్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు.అనంతరం బయోమెట్రిక్ ద్వారా ఆ కుటుంబంలో ఇంటి పెద్ద అథేంటికేషన్ తీసుకుంటారని అన్నారు.ఈనెల 28 నాటికి ఈ సర్వేను పూర్తి చేయాలని, అధికారులకు సూచించారు, ఈ సర్వేలో స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్, ఎంపీడీవో, కమిషనర్, సచివాలయ సిబ్బంది సమావేశంలో పాల్గొంటున్నారు.

## ఇమ్మానుయేలు మృతి పార్టీకి తీరని లోటు
## కొమ్మాలపాటి సాయి సుధాకర్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

తెదేపా కార్యకర్త ఇమ్మానుయేలు మృతి పార్టీకి తీరనిలోటని నియోజకవర్గ తెదేపా యువ నాయకులు సాయి సుధాకర్ పేర్కొన్నారు.బెల్లంకొండ మండలం చంద్రరాజుపాలెం గ్రామంలో కొడవిటి ఇమ్మనెయేలు మరణించిగా వారి నివాసానికి వెళ్లి వారి భౌతికయానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయి సుధాకర్ మాట్లాడుతూ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఇమ్మానియేల్ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మీ కుటుంబానికి అండగా ఉంటారని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ వెంట నివాళులు అర్పించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజ సెక్రటరీ వెన్నా సాంబశివ రెడ్డి, బెల్లంకొండ తెదేపా స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఖాదర్ భాషకు నంద్యాల ఎంపీ సీటు ఇవ్వాలి: స్టేట్ ముస్లీమ్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

నిస్వార్థ సేవాపరుడు, నిత్యం ప్రజా సంక్షేమం, మైనార్టీ అభివృద్ధి కోసం పాటుపడే మైనార్టీల పక్షపాతి నిజమైన ఎంపీ అర్హత కలిగిన నాయకుడు, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్ భాషా కు నంద్యాల ఎంపీ టికెట్ ఇవ్వాలని స్థానిక వైసిపి నాయకులు స్టేట్ ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి శుక్రవారం కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ విభాగాన్ని రాష్ట్రంలో బలోపేతం చేసి 2019 ఎలక్షన్లలో మైనార్టీలందరినీ ఏకతాటి మీదికి తీసుకువచ్చి 99 శాతం మైనార్టీల ఓటింగ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి పడేవిధంగా చేసిన వ్యక్తి ఖాదర్బాష అని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అతని పనితనాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ మళ్లీ 2024 ఎలక్షన్ కు కూడా మైనార్టీ సేవకుడిగా ఖాదర్బాష ను నియమించారంటే అతని పనితనం ఏంటో అందరికి తెలుసన్నారు. అందువల్ల మైనార్టీ సేవకులు అయిన ఖాదర్బాషకు నంద్యాల ఎంపీగా అవకాశం కల్పించాలని, తద్వారా మైనార్టీ సమస్యలు మరియు పార్లమెంట్ పరిధి సమస్యలు లోక్ సభలో గళమెత్తుతారన్నారు. ఒక్క రూపాయి కూడా జీతం ఆశించకుండా వక్ఫ్ బోర్డ్ లో సేవలు అందించిన ఖాదర్ భాష కి నంద్యాల ఎంపీగా అవకాశం కల్పించాలని అధిష్టానం పెద్దలకు తెలియజేస్తున్నట్టు తెలిపారు. మన రాష్ట్రంలో రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులుగా చాలా మంది పనిచేసైనా మైనారిటీలను బలోపేతం చేయడానికి వారేమి చేయలేదని, మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులుగా ఖాదర్ బాషా నియామకమైన తర్వాత మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేశారన్నారు. రాష్ట్ర మంతా తన సొంత నిధులు ఖర్చు చేస్తూ వివిధ కార్యక్రమాలు చేస్తూ , పార్టీలో మైనారిటీ విభాగం ఒక ముఖ్య భూమిక నిర్వహించే స్థాయికి తీసుకొచ్చారని, వక్ఫ్ బోర్డు అధ్యక్షునిగా నియామకం అయిన తర్వాత, వక్ఫ్ ఆస్తులు పరిరక్షిస్తూ ,మసీదులు, దర్గాలని అభివృద్ధి పరచారన్నారు. ఉన్నత వ్యక్తిత్వం , మైనారిటీలకు మంచి చేసే స్వభావం ఉన్న వ్యక్తిని ఎంపీగా చేసుకుని పార్టీకి, ముస్లిం సమాజానికి చాలా మంచి జరుగుతుందన్నారు, కావున జగన్ మోహన్ రెడ్డి , పార్టీకి, ముస్లిం సమాజానికి మంచి జరగాలంటే, ముస్లింలు పార్టీలో ఇంకా చేరువ కావాలంటే, పార్టీ కోసం సమయం, తన సొంత నిధులు వెచ్చించి రేయింబవళ్ళు పార్టీ కోసమే పనిచేస్తూ పార్టీకి మంచి పేరు తెస్తున్న వ్ ఖాదర్ బాషా గారికి నంద్యాలఎంపీ సీటు తప్పక ఇవ్వాలని కోరారు. ఇది యావత్ రాష్ట్ర ముస్లిం మైనారిటీల ఆకాంక్ష అని ఆయన అన్నారు.

# రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేదు : జూలకంటి బ్రహ్మానందరెడ్డి





కారంపూడి, మేజర్ న్యూస్ :

ఒప్పచర్ల గ్రామంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి. కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామ శివారులో శుక్రవారం సంక్రాంతి సందర్భంగా తెలుగుదేశంపార్టీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ టిడిపి జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సామాన్య ప్రజలకు న్యాయం లేదని అన్నారు. అలాగే రాష్ట్రమంతా మాదకద్రవ్యాలతో నిండి పోయిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదని వారు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలను చంద్రబాబు నాయుడు ఆదరిస్తారు. అన్ని వర్గాలకు చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు మాచర్ల నియోజకవర్గం సమన్వయకర్త బుస రామాంజనేయులు మండల అధ్యక్షులు కేసనపల్లి కృష్ణ బాబు కారంపూడి టౌన్ అధ్యక్షుడు లక్ష్మయ్య ఒప్పిచర్ల గ్రామ అధ్యక్షులు కూరాకుల కోటేశ్వరరావు నరమాలపాడు అధ్యక్షులు ఇది రాజు నాగేశ్వరరావు కొండ సీతారామయ్య ఎస్కే సైదా వలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



నరసరావుపేట మేజర్ న్యూస్

జిల్లాలో వినూనత్నంగా చేపట్టిన గ్రామోదయం, నగరోదయం కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారులు గుర్తించిన పనులపై తగిన ఉత్తర్వులు జారీచేసి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం స్తానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలములోని యస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలునుండి మండల ప్రత్యక అధికారాలతో కలసి మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ససందర్భంగా పలువురు మండల ప్రత్యేక అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటెషన్ ద్వారా వారు గుర్తించిన అంశాలను వివరించారు.కుల గణన ప్రక్రియా ఎలా జరుగుతుంది ఆన్‌లైన్ అప్‌డేషన్ వేగవంతం చేయాలి. దివ్యా0గుల ఓటరు నమోదు, బంగారుతల్లి, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ,ఆయుష్మాన్ భారత్ పీ యం జన ఆరోగ్య యోజనవంటి,ఆడుధాం ఆంధ్ర కార్యక్రమాలపై సమీక్షించారు. అదే విదముగా రానున్న ఎన్నికలను ద్రష్టిలో పెట్టుకొని అవసరమైన పాటశాలలో మౌలిక వసతులు, ర్యాంపులు వంటి పనులు ( ఎ.యం.యఫ్) పూర్తి చేయాలన్నారు. అంగన్ వాడీ వర్క్ విధులలో చేరే విదంగా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఓ పి పెంచాలి అన్నారు గ్రామోదయం, నగరోదయం కార్యక్రమం ద్వారా మార్పు కనపడాలని ఆ విధముగా అధికారులు ఏ కాగ్రతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోడికత్తి కేసులో జగన్ ఎందుకు కోర్టుకు వెళ్లడం లేదు?: ప్రత్తిపాటి

చిలకలూరిపేట , మేజర్ న్యూస్



కోడికత్తి కేసులో సీఎం జగన్ ఎందుకు కోర్టుకు హాజరు కావడం లేదో ప్రజలకైనా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. అన్నీ చూస్తుంటే... అయిదేళ్లుగా జైల్లో మగ్గిపోతున్న ఒక నిరుపేద, దళిత యువకుడు శ్రీను కేసులో జగన్ తీరుపైనే అందరిలో అనుమానాలు కలుగుతున్నాయని, కనీసం అతడికి బెయిల్ కూడా అడ్డుపడుతూ జగన్ వాటిని నిజం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు ప్రత్తిపాటి. ఒకవైపు అంతులేని దాడులు, అత్యాచారాలు, మరోవైపు వారి హక్కులపై ఉక్కుపాదంతో జగన్ దళితుల ఉసురు తీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేటలోని నివాసంలో శుక్రవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. నాడు విశాఖ విమానశ్రయంలో జరిగిన ఘటనలో ఎలాంటి రాజకీయ కుట్ర లేదని, జగన్‌పై అభిమానంతోనే శ్రీను ఆ పని చేసినట్లు స్వయాన జాతీయ దర్యాప్తు సంస్థనే తేల్చినా... మరింత లోతైన విచారణ కోరుతూ జగన్ కేసుని సాగలాగుతుండడం ఆయన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాదా అని ప్రశ్నించారు ప్రత్తిపాటి. నాడు ఎన్నికలకు ముందు సొంతబాబాయి వైఎస్ వివేకా హత్య కేసులానే, కోడికత్తి ఘటనను రాజాకీయ ప్రయోజనాలకు వాడుకున్నారు. తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై లేనిపోని అభాండాలు వేశారు. ఈ రెండు కేసుల్లో జాతీయస్థాయి దర్యాప్తు సంస్థలు అయిన సీబీఐ, ఎన్ఐఏలే వాస్తవాల్ని వెల్లడించాయని అన్నారు. ఇప్పుడు కోర్టుకు వెళితే తన భండారం పూర్తిగా బయట పడతుందనే జగన్ దొంగనాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. కోడికత్తి శ్రీను బయటకు రావడం, జగన్ నిజస్వరూపం ప్రజలందరికీ తెలియడం త్వరలోనే ఖాయమన్నారు ప్రత్తిపాటి.

**త్వరలో మెగా డీఎస్సీ..**

ఉభయ సభలనుద్దేశించి ప్రసగించిన గవర్నర్ తమిళిసై తెలంగాణలో తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని 6 నెలల్లో మెగా డీఎస్సీ ప్రకటిస్తామని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన మొదదలైందని వెల్లడించారు.

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలోనే మెగా డీఎస్సీ వేసేలా అడుగులేస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల తేదీని కూడా పొందుపరిచింది. ఈ నోటిఫికేషన్ కోసం డీఎస్సీ అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. తెలంగాణ రాష్ట్రంలో వీలైనంత త్వరగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వీలైనంత త్వరగా అమలు అయ్యేలా కృషి చేస్తానని ప్రొ. కోదండరాం పేర్కొనటం నిరుద్యోగుల్లో హర్షం వ్యక్తమౌతోంది.

**తెలంగాణలో 20,740 టీచర్ ఉద్యోగాలు :**

తెలంగాణ రాష్ట్రంలో 20,740 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు విద్యాశాఖ అధికారులు లెక్కగట్టారు. 2022లో ప్రభుత్వం 13 వేల ఖాళీలు భర్తీ చేస్తామని తెలిపింది. ఈ మేరకు 2023లో 5,089 పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహణకు సిద్ధమైంది. ఈ క్రమంలో ప్రస్తుతం విద్యాశాఖ ఏయే విభాగాల్లో ఎన్ని ఖాళీలున్నాయనే అంశాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందించిన నివేదికలో పేర్కొంది.

స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు కూడా ఎస్‌జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా 70 శాతం భర్తీ చేయాల్సి ఉంటుందని.. మిగిలిన 30 శాతం ప్రత్యక్ష నియామకం చేపట్టడం ద్వారా భర్తీ చేయాలనే విషయాన్ని సూచించింది. జిల్లా విద్యాశాఖ అధికారులు కేవలం ఐదు జిల్లాలకే ఉన్నారని.. మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు 467 ఖాళీగా ఉన్నాయని తెలిపింది. వీటిల్లో ఎన్ని భర్తీ చేస్తారనేది కొత్త ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఉంటుంది.

**టీఎస్పీయస్సీ గ్రూప్-2 రీషెడ్యూలు**

తెలంగాణ గ్రూప్-2 పరీక్షలను ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ తొలుత భావించింది.




సన్నద్ధతకు సమయం కావాలంటూ నిరుద్యోగుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు నవంబరు 2, 3 తేదీల్లో పరీక్ష నిర్వహించాలని కమిషన్ రీషెడ్యూల్ చేసింది. అయితే నవంబరు 3 నుంచి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ చేపట్టడంతో 2024 జనవరి 6, 7 తేదీల్లో పరీక్షలు జరపాలని రీషెడ్యూల్ చేశారు. అయితే తాజాగా టీఎస్పీయస్సీ బోర్డును ప్రక్షాలన చేసిన సర్కార్ కొత్త బోర్డు ఏర్పాటు తరువాతే పరీక్షలు నిర్వహించాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలో జనవరిలో జరిగే గ్రూప్ 2 పరీక్ష మరోమారు రీషెడ్యూలు చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు టీఎస్పీఎస్సీ పరీక్షలన్నీ రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ ప్రకారం రిక్రూట్‌మెంట్ చేసే అవకాశం ఉంది. త్వరలో కొత్త పరీక్ష తేదీలు ప్రకటించే అవకాశం ఉంది. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3లను మళ్లీ నిర్వహించే అవకాశం ఉంది.

**పోలీస్ నియామక ప్రక్రియను వెంటనే చేపట్టాలి**

పోలీస్ నియామక పక్రియను వెంటనే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోలీస్, వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలపై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో 'ఉద్యోగ నియామకాలను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియామకాల ప్రక్రియలో ఉన్న లోటు పాట్లు, వాటిని అధిగమించే అంశాలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ఉద్యోగ నియామకాలపై కూడా నివేదిక ఇవ్వాలని, సాధ్యమైనంత త్వరగా పోలీస్ ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు.

**పోలీసు, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు**

విధి నిర్వహణలో తీవ్ర పని ఒత్తిడి, ఎక్కువ సమయం విధులు నిర్వహించే పోలీస్, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ చూపే అంశంపై సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. పోలీస్ ఉన్నతాధికారుల నుండి కానిస్టేబుల్ వరకు, ఆర్టీసీలో ఉన్నతాధికారుల నుండి కండక్టర్, క్రింది స్థాయి ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కోరుకొండ సైనిక్ స్కూల్ మాదిరిగా ఈ పాఠశాలు ఉండాలన్నారు. ఉత్తర, దక్షణ తెలంగాణాలో ఈ పాఠశాలలు ఏర్పాటు చేసేందుకై తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**హెూమ్ గార్డుల నియామకాలు**

పోలీస్ శాఖలో గత ఏడెనిమిదేళ్ళుగా హెూమ్ గార్డుల నియామకాలు లేవని, పోలీస్ శాఖలో మరింత సమర్థవంతంగా సేవలు ఉపయోగించుకునేందుకై వెంటనే హెూమ్ గార్డుల నియామకాలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి డీజీపీని ఆదేశించారు. హెూమ్ గార్డుల ఆరోగ్యం, ఆర్థిక, వైద్య అవసరాలు తీరేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణకు హెూమ్ గార్డుల సేవలను మరింత విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు.

## జనవరి 22 ఓటర్ల జాబితా వెల్లడి



నరసరావుపేట మేజర్‌న్యూస్

ఈనెల 22న సమగ్ర ఓటర్ల జాబితా వెల్లడించనున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ప్రాత్యేక సారాంశ సవరణ-2024 పై అమరావతి నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాలయములో యస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొనారు. ప్రధాన ఎన్నికల అధికారి సూచనలను, సలహాలను పాటించి విధులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కి వివరించారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందిని భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు పిబ్రవరి- 1 నుండి 10 వ తారీఖులోపల పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జనవరి -22 న ఓటర్ల జాబితాను వెల్లడించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు ప్రతి పోప్లింగ్ స్తేషన్లో ఓటర్ల జాగిబితాను ప్రదర్శించడంతో పాటు అవసరమైన ప్రధాన కూడళ్ళ లో కూడా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, రెవిన్యూ డివిజినల అధికారి శేషి రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళలకు, కళాకారులకు పుట్టినిల్లు చిలకలూరిపేట

### మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకొని ప్రతీ ఏటా మేకపోతుల వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో నిర్వహిస్తున్న చిలకలూరిపేట కళాతోరణం 19 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సంగీత (పాటల)పోటీల కార్యక్రమం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ యందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి పుల్లారావు మట్లాడుతూ, కళాపరిషత్‌లకు, కళాకారులకు పుట్టినిల్లు చిలకలూరిపేట అని, కళాకారులకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేసారు. ఈ సందర్భంగా పరిషత్ నిర్వాహకులు నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణకు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సన్మానంలో పలువురు తెలుగు దేశం పార్టీ నేతలు పాల్గొని సత్యనారాయణను సత్కరించడం జరిగింది. పాటల పోటీల సందర్భంగా పలువురు పాడిన పాటలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిన జగన్

### టిడిపి నేత డాక్టర్ పారా లక్ష్మయ్య ధ్వజం - టిడిపిలోకి భారీగా చేరికలు

### హాజరైన పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు





నూజెండ్ల మేజర్‌న్యూస్:

వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం జగన్ రాష్ట్రాన్ని రావణ కాష్టం లా మార్చారని టిడిపి ముఖ్య నేత డాక్టర్ పారా లక్ష్మయ్య ధ్వజమెత్తారు. నూజెండ్ల మండలంలోని కొత్తజడ్డా వారిపాలెంలో వైసీపీకి చెందిన 70కుటుంబాలు శుక్రవారం టిడిపిలో చేరారు. మండలంలోని కొత్త జడ్డవారిపాలెంకు టిడిపి నాయకులకు యువత మోటార్ సైకిల్ ర్యాలీతో నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో 70 కుటుంబాల వారికి పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అపార్టీ ముఖ్య నాయకుడు పారా లక్ష్మయ్య పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాదాలక్ష్మీ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వస్తేనే తమ ప్రాంతాలు అభివృద్ధి తమ పిల్లలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని, వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు అనేక కుటుంబాలు నష్టపోయా అన్నారు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామాల్లో కుటుంబాల్లో తగాదాలు పెట్టే విధంగా రాజకీయాలు చేస్తున్నాడని అన్నారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండలో రౌడీలు, గుండాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పెంచి పోషిస్తున్నారని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ద్వారా వారి దుర్మార్గ చర్యలకు అడ్డుకట్ట వేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో స్వచ్ఛమైన మంచినీరు ఇంటింటికి అందించటమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ శావలాపురం జడ్పిటిసి పారా హైమావతి మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ లగడపాటి వెంకట్రావు టిడిపి నాయకులు వంకాయలపాటి పేరయ్య ముంద్రు సుబ్బారావు రొడ్డ వీరాంజనేయరెడ్డి గంగినేని ఆంజనేయులు నక్కా వీరారెడ్డి బచ్చు అంజిరెడ్డి లగడపాటి హనుమంతరావు కే వీరయ్య లగడపాటి వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు గిరిశాల నాగేశ్వరరావు మద్దుల సత్యం బత్తుల గోవిందరాజులు సోమేపల్లి బ్రహ్మయ్య మేదరమెట్ల అనిల్ కొండారెడ్డి బాల గురవయ్య కర్ణపూడి ఈశ్వరయ్య తాతయ్య పాల్గొన్నారు.

## వేమన సాహిత్యం అజరామరం

### పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



నరసరావుపేట మేజర్ న్యూస్

శ్రీనాథ సాహితీ పరిషత్తు వారి దశమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా కవి వేమన జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నేటి సమాజానికి ప్రజాకవి వేమన సాహిత్యం అవసరమా అనే అంశంపై చర్చా కార్యక్రమాన్ని పరి షత్ కార్యదర్శి స్వర్ణ చిన్నరామిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పాల్గొన్నారు . ఏపీ. అధికారభాష సంఘం సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు అతిథులుగా విచ్చేశారు. సమావేశానికి రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ రెడ్డి మస్తాన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ చర్చా కార్యక్రమంలో పలువురు పాల్గొని వేమన సాహిత్యం ప్రజలకు ఎంతవరకు అవసరం అనే విషయంపై వారి అభిప్రాయాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, నైతిక ఆధునిక ,సమన్యాయ దృక్పథం కలిగిన మహా వ్యక్తి వేమన అని తన ఉద్దేశాన్ని లక్ష్యాన్ని ప్రజలకు డైరెక్ట్‌గా అందజేయడం కోసం శతక సాహితీ ప్రక్రియను ఎంచుకున్నారని తెలిపారు. ప్రతి ప్రాంతంలో ప్రతి వ్యక్తికి తెలిసిన ప్రజాసాహిత్యం వేమన పద్యాలని మన జీవన విధానంలో కలిసిపోయాయని విపులీకరించారు. పాఠశాల విద్యా స్థాయిలో వేమన పద్యాలను తప్పనిసరిగా అధ్యయనం చేయాలని వారు విద్యార్థులకు సూచించారు. గత పది సంవత్సరాల నుండి తెలుగు భాషకు సాహిత్యానికి శ్రీనాథ సాహితి పరిషత్తు చేస్తున్న కృషిని అభినందించారు. అధికార భాషా సంఘం సభ్యులు డా. కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేమన పద్యంలోని అంతరాత్మను అంతరార్థాన్ని పద్యం మకుటంలో గల గూడార్థాన్ని వివరించారు. నరసరావుపేట కవులకు సాహితీకారులకు పట్టుకోమ్మని తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి భాషా సంఘం చేస్తున్న కృషిని వివరించారు. శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో నరసరావుపేట లో ప్రముఖంగా వేమన సాహిత్యాన్ని పద్యాలను తమ సొంత బాణీతో ఆలపిస్తూ 30 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్న మహేష్ ని ఈ సందర్భంగా కలెక్టర్ మరియు అధికార భాషా సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. వేమన మహేష్ మాట్లాడుతూ వేమన సాహిత్యాన్ని కోసం తాను బెంగళూరు ,మద్రాసు ప్రాంతాలు పర్యటించి అనేక సమావేశాల్లో వేమన సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేసినట్లు మరియు క్యాసెట్ల రూపంలో సీడీల రూపంలో వేమన సాహిత్యాన్ని ప్రజలకు చెరువు చేసినట్లు మహేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో అనేక వేమన పద్యాలను ఆలపిస్తూ పద్యాలలోని అర్థాన్ని పూర్తిగా వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సంస్కృత కళాశాల ప్రిన్సిపల్ సత్య శ్రీనివాస్ అయ్యం గారు, రత్నాకర్ రాము, పద్య కవి వెంకట్‌రెడ్డి, సమైక్య భారతీయ అధ్యక్షులు కన్నయ్య, ఉపాధ్యాయులు శ్రీమతి బి.శివకుమారి, చలమా రెడ్డి, పల్నాడు కళాక్షేత్రం అద్యక్షులు పొన్నపాటి. ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## సామాజిక సమత సంకల్ప యాత్రకు బయలుదేరిన వైసీపీ నాయకులు

రెంటచింతల మేజర్ న్యూస్

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే అంబేద్కర్ ఆశయ సాధన సాధ్యమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శుక్రవారం విజయవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనం, కాంస్య విగ్రహావిష్కరణ పురస్కరించుకుని సామాజిక సమతా సంకల్పం సభకు హాజరయ్యేందుకు రెంటచింతల నుంచి వెళుతున్న బస్సులకు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి జెండా ఊపి ఎంపీపీ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా పలువురు సచివాలయ అధికారులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటాలకు



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహాలక్ష్మి మాట్లాడుతూ భావితరాలకు అంబేద్కర్ ఆదర్శప్రాయుడన్నారు. ఎంపీపీ చౌడేశ్వరి మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి అజరామరమన్నారు. విగ్రహాలు జాతి జీవన వికాస చారిత్రక ప్రతిబింబింబాలని, సమాజాన్ని చైతన్యపరిచే విగ్రహాలు మంచి సందేశాలకు ప్రతిరూపాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైయస్సార్సీపి శ్రేణులు విజయవాడకు ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, జేఏసీ జిల్లా కన్వీనర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, జడ్పిటిసి శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ జెడ్పిటిసి నవులూరి భాస్కర్ రెడ్డి, జెట్టిపాలెం సర్పంచ్ దావులూరి రమేష్, దాసరి రమేష్, వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితుల ఓట్ల కోసమే అంబేద్కర్ విగ్రహావిష్కరణ: జూలకంటి

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:

దళితుల ఓట్ల కోసమే ఎన్నికల ముందు అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమమని, విగ్రహాలు పెట్టి దళితులను మభ్య పెట్టాలని చూస్తే అది జరగని పనని, ఇప్పటికే రాష్ట్రంలో దళిత వర్గాలు తమకు జరిగిన అన్యాయంపై ఆగ్రహంగా ఉన్నారని, మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ దళితులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి, అధికారంలోకి వచ్చాక దళితులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విస్మరించారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి దళితులు సిద్ధంగా ఉన్నారని జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు.